# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 16 డిసెంబరు , 2024 | పేజీలు :04


## సజావుగా గ్రూప్ -2 పరీక్షలు




**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ తెలిపారు. ఆదివారం ఉదయం తాడూరు పోలీస్ హెడ్ క్వార్టర్స్ వద్ద గల స్ట్రాంగ్ రూము నుండి గ్రూప్ 2పరీక్ష ప్రశ్నాపత్రాల తరలింపు ప్రక్రియను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి పరిశీలించారు. అనంతరం తంగళ్లపల్లి మండలంలోని తాడూరు గ్రామలో సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, సిరిసిల్లలోని గీతా నగర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పోలీస్ బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూం నుండి ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలను తరలించామని అన్నారు. పరీక్షా కేంద్రంలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, ఎక్కడ ఎటువంటి సమస్య రాలేదని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నియమాలను పాటిస్తూ పకడ్బంధీగా గ్రూప్ 2 పరీక్షలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట సిరిసిల్ల ఆర్డీవో ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాసర పుణ్యక్షేత్రం వద్ద

# నేరాలు, ఆత్మహత్యలకు కారణం ఇదేనా...?

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:**రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం బాసర సరస్వతి దేవాలయం సరిహద్దులో ఉన్న గోదావరి నది ఆత్మహత్యలకు అనువైన ప్రాంతంగా ఎంచుకోవడం,నిఘా లోపంతో ఆత్మహత్యలకు కారణం అవుతున్నట్లు సమాచారం.జిల్లా కేంద్రానికి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహారాష్ట్ర,రెండు కిలోమీటర్ల దూరంలో నిజామాబాద్ జిల్లా సరిహద్దులు బాసర పుణ్యక్షేత్రం కొలువై ఉంది.మేజర్ గ్రామపంచాయతీ,నాలుగు అనుబంధ గ్రామాలు,బాసర ట్రిబుల్ ఐటీ,రైల్వే స్టేషన్,అమ్మవారి ఆలయం,గోదావరి నదిపై రైల్వే మార్గం,రవాణా బ్రిడ్జి ఉండటమే ఇక్కడ ఆత్మహత్యలకు,నేరాలకు కారణం అవుతుంది.దక్షిణ మధ్యరైల్వే తెలంగాణ మహారాష్ట్రను కలిపి ప్రధాన మార్గం ఇది.ఇక్కడ స్థానిక ప్రజలతో పాటు,తెలంగాణ మహారాష్ట్ర,ఏపీ,కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు ప్రజలు ఎక్కువ సంఖ్యలో బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రము కు వస్తుంటారు.ప్రతినిత్యం జనంతో సందడి ఉండటంతో నేరాల నియంత్రణపై పోలీసు శాఖ ఎంత దృష్టి పెట్టినా తగ్గడం లేదు. నిర్మల్ జిల్లా కేంద్రానికి 70 కి.మీ.ల దూరంలో మహారాష్ట్ర కు 2 కి.మీ.ల దూరంలో నిజామాబాద్ జిల్లా సరిహద్దుకు కి.మీ దూరం లో ఉంటుంది.మేజర గ్రామ పంచాయతీ కావడం,అందులో నాలుగు అనుబంధ గ్రామాలు ఉండటంతో పాలు బాసర ట్రిపుల్ ఐటీ,రైల్వే





స్టేషన్,అమ్మవారి ఆలయం,గోవావరి నదిపై రైల్వేమార్గం రవాణ బ్రిడ్జిలు ఉండటమే ఇక్కడ నేరాలు జరగడానికి కారణం అవుతున్నాయి.దక్షిణ మధ్య రైల్వే తెలంగాణ మహారాష్ట్రను కలిపే ప్రధాన మార్గం ఇదే.ఇక్కడ స్థానిక ప్రజలతో పాటు తెలంగాణ,మహారాష్ట్ర,ఏపీ,కార్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు,ప్రజలు ఎక్కువ సంఖ్యలో బాసర సరస్వతి అమ్మవారి క్షేతము కు వస్తుంటారు.ప్రతినిత్యం జనంతో సందడి ఉండటంతో నేరాల నియంత్రణ పై పోలీసు శాఖ ఎంత దృష్టి పెట్టినా తగ్గడం లేదు.గోదావరిపై రెండు బ్రిడ్జీలు ఉండటంవల్ల,సంవత్సరం అంతా నీళ్ల ప్రవహిస్తుండటంతో తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్రకు చెందిన సరిహద్దు గ్రామాలవారు ఆత్మహత్యలకు ఈ ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు.ఇక్కడికి వచ్చిన వారిలో అమ్మవారి దర్శనం కోసం వచ్చిన వారిలో అమ్మవారి దర్శనం కోసం వచ్చినవారుగా భావించడానికి ఆస్కారం లేకపోలేదు.

**తీసుకోవాల్సిన చర్యలు...**

గోదావరి వంతెన వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి,పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలి.వంతెన గోడల ఎత్తు పెంచి పోలీ ఔట్ పోస్టును ఏర్పాటు చేయాలి,గజ ఈతగాళను నియమించి రాత్రి సమయంలో పోలీసు నిఘా పెంచాలని,ప్రతినిత్యం తనిఖీలు చేపట్టి అనుమానం కలిగిన వ్యక్తుల ను విచారించాల్సిందే గోదావరి నది లో దూకిన వారిని,ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించేందుకు బాసరలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలి.బాసరలో ప్రమాదం జరిగినా,ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వారిని రక్షించేందుకు 40 కిమీ దూరంలో ఉన్న నిజామాబాద్,30 కి.మీల దూరంలో ఉన్న బైంసాకు తరలించడం వల్ల సమయానికి వైద్యం అందక కొందరు ఎందరో అభాగ్యులు చనిపోయారు.బాసరలో పీహెచ్‌సీ మాత్రమే ఉండటంతో సరియైన వైద్యం అందడం లేదు.స్థానిక పోలీస్ స్టేషన్ లో సిబ్బంది.సంఖ్యను పెంచాలి.ఇద్దరు ఎస్సైలను నియమించి,రక్షణ చర్యలు మరింత సమర్థవంతంగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి 'జై కొట్టిన యువత'

### అసోసియేషన్ బిల్డింగ్ మెటీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు
### మండలిలో మీ గొంతునవుతానంటూ హామీ

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి డా.వి.నరేందర్‌రెడ్డి విస్తృతంగా పర్యటిస్తూ తనదైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. పాఠశాలల, లైబ్రరీలు, కాలేజీలను సందర్శిస్తూ నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులతో సమావేశమవుతున్నారు. నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చేందుకు ప్రత్యేక యాప్ ప్రారంభించారు. స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్నారు. ఇక సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత మేరకు సాయం చేస్తూ భరోసానిస్తున్నారు. ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ముందుకు సాగుతూ పట్టభద్రులకు అండగా నిలుస్తున్నారు. కరీంనగర్ జిల్లా అసోసియేషన్ బిల్డింగ్ మెటీరియల్ ఎంప్లాయిస్ యూనియన్‌ను కరీంనగర్‌లో ఆదివారం సంఘ సభ్యులందరితో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి హాజరై నూతన కమిటీని అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సంధర్బంగా కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డికి మద్దతు తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని వెల్లడించారు. గౌరవాధ్యక్షుడిగా శ్రీరాం విజయ్, కట్ల భాస్కర్, అధ్యక్షుడిగా కట్ట నాగరాజ్, ముఖ్య సలహాదారులుగా రామిడి మహేందర్‌రెడ్డి, సతీష్ రాయ్, ఉపాధ్యక్షులుగా రమేష్, సిబ్బి నేటిగిరిధర్, శ్రీనివాస్, పవన్, జనరల్ సెక్రటరీగా అంకం శివరామ్, సహాయ సెక్రటరీలుగా దుబాక వెంకటేష్, సాగర్, మంగళపల్లి శ్రీకాంత్ బడికల శ్రవణ్, గుడిసె దీపక్, కోశాధికారిలుగా గూడ నరేష్, పిట్టల పవన్, కార్యవర్గ సభ్యులుగా కుంభం సాగర్ కుమార్, గోనె విష్ణు వర్దన్, సుంకరి శ్రీనివాస్, వరుకోలు రమేష్, గోపి కుమార్‌లు నియామకమయ్యారు.





## రోడ్లు ఇట్లా.. ప్రయాణం ఎట్లా?

### గుంతలలో ప్రయాణికుల తిప్పలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ఓడేడ్ నుండి మంథని వెళ్లే ప్రధాన రహదారిపై అడుగడుగునా భారీగా గుంతలు పడడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం నుండి గంగపురి వరకు ఉన్నటువంటి రోడ్డు సుమారు 20 కిలోమీటర్లు ఉంది నిత్యం రాకపోకలు సాగుతాయి.రోడ్డు మాత్రం అధ్వానంగా ఉంది రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది.తారు రోడ్డు వేసి ఏండ్లు గడుస్తున్నా మరమ్మత్తులు కూడా చేపట్టలేదు, ప్రభుత్వాలు మారిన రోడ్డు పరిస్థితి ఇంతేనని వాహనదారులు మొరపెట్టుకుంటున్నారు. ఈ రోడ్డుపై ఉన్న గుంతల్లో పడి ప్రమాదాలు జరిగాయి. రోడ్లపై వాహనాలు వెళుతున్న సమయంలో వస్తున్న దుమ్ము ధూళితో ప్రధాన రహదారి పక్కనే ఉన్న గ్రామస్థులు అనారోగ్య బారిన పడుతున్నారు.వాహనాలు డ్యా మేజ్ కూడా చాలా అవుతున్నాయని వాహనాల డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కూడా ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఈ రోడ్డు స్థితిగతులు, అవస్థలు గమనిస్తూ కూడా మరమ్మత్తులు చేయించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**రోడ్డు ఇలా ఉంటే ప్రయాణం ఎలా చేయాలి ..?**

ఐలాపురం విష్ణు ఓడేడు గ్రామస్తుడు ఓడేడ్ నుండి గంగపురి వరకు వెళ్లే ప్రధాన రోడ్లు పూర్తిగా శిథిలమయ్యాయి. గజానికి ఒక గుంతలు ఉండడంతో రోడ్డుపై ప్రయాణాలు చేయడం వాహనదారులకు గగనంగా మారింది.ఎన్నో సంవత్సరాల క్రితం నిర్వహించిన రోడ్లు పట్టించుకోకపోవడంతో రోడ్లు మొత్తం గుంతల మయంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి.



# ఈనెల 17న 'చలో హైదరాబాద్' కార్యక్రమం



ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్, సిబ్బంది యూనియన్ ముత్తారం మండల అధ్యక్షులు జక్కుల మల్లిఖార్జున్ మాట్లాడుతూ ఈనెల 17న చలోహైదరాబాద్ కార్యక్రమాన్ని పంచాయతీ ఉద్యోగ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. అలాగే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత నాలుగు నుండి ఆరు నెలల వరకు రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని జిల్లాలో పది నెలల వరకు వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తున్నారని అప్పుల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంకు వేతనాల బకాయిపై రాష్ట్ర వ్యాప్తంగా అనేకమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రాష్ట్రంలో ఇప్పటి వరకు మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు పనులు చేస్తూ 186 మంది చనిపోయారని గుర్తు చేశారు. ఇప్పటికీ కూడా వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం గాని ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం గానీ ఎటువంటి నోచుకోకుండా దిక్కు లేకుండా చనిపోయిన కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు. పంచాయితీ ఉద్యోగ కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా విద్యుత్ సరఫరా డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితిలో కూడా ప్రతి నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నారని 40 సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న పర్మినెంట్ చేసిన ప్రభుత్వమే లేదని పాలకులు వస్తున్నారు పోతున్నారు తప్ప మా సమస్యలు పరిష్కారం కావడం లేదని మల్లికార్జున అన్నారు. ప్రభుత్వ పాలకులు పంచాయితీ సిబ్బంది పట్ల వివక్షత చూపుతున్నారని మేము గ్రామాలలో ప్రజల ఆరోగ్యాల సౌకర్యాల కోసం పనిచేస్తున్నామని గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం జీవో నెంబర్ 51 ద్వారా పడుతున్న ఇబ్బందుల పై గత అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు మాట్లాడిన ఏప్రభుత్వం కూడా పట్టించుకోలేదని గత ప్రభుత్వ విధానాలని ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ప్రజలలో మార్పు కావాలని కోరుతున్నది కానీ మా పంచాయతీ కార్మికుల సమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు.గ్రామపంచాయతీ కార్మికులకు కట్టు బానిసలుగా చేసే మెడకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయమని 51 జీవో సవరించాలని రాష్ట్రములో బకాయిపడిన వేతనాలను చెల్లిస్తూ ప్రత్యేక గ్రాంట్ ను కేటాయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల వరకు కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలనిపిఎఫ్ఈఎస్ఐసౌకర్యాలు కల్పించాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చే యాలని కోరుతూఈ నెల 17న చలో హైదరాబాద్ కా ర్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని రా ష్ట్రంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు,కారోబార్ బిల్ కలెక్టర్,స్లీపర్‌పంప్ఆపరేటర్,ఎలక్ట్రిషన్అటెండర్ లందరూహాజరైవిజయవంతంచేయాలనివారు కోరారు.

## ధ్వజస్తంభం పునఃప్రతిష్టాపన..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :మండలంలోని పురాతన శివాలయం గుడి ముందు ధ్వజస్తంభం పునః ప్రతిష్టాపన చేశారు.ఆదివారం ధ్వజస్థంభం దాత రాచర్ల దయానంద్‌శర్మరాణి దంపతులు ఆధ్వర్యంలో జరుపగా వేదపఠనం,ఆవాహిత దేవత పూజ కార్యక్రమాన్ని పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం పండుగ వాతవరణంలో నిర్వహించారు.ప్రజాప్రతినిధులు,ఆలయ అర్చకులు రాచర్ల హన్మాండ్లు ఫణింద్రశర్మ,భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.బొమ్మకంటి శ్రీనివాస్,రాచర్ల దయనంద్ శర్మరాణి, సింగిల్విండో గుండారపు కృష్ణారెడ్డి,నేవూరివెంకట్‌రెడ్డి,గడ్డంజితెందర్,గుండాడి వెంకట్‌రెడ్డి,బ్యాంక్ నర్సయ్య గ్రామస్థులు హాజరయ్యారు.

## తెలంగాణలో మళ్లీ వీఆర్‌ఓ వ్యవస్థ..!

ప్రజాపక్షం/సారంగాపూర్ :తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థలో మళ్లీ మార్పులు రాబోతున్నాయి.కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి రాబోతుంది.తిరిగి వీఆర్వో,వీఆర్‌ఏ వ్యవస్థలను పునరుద్ధరించేందుకు సిద్ధమైంది.వచ్చే ఏడాది నుంచి ఈ కొత్త మార్పులు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.రెవెన్యూ శాఖ ప్రక్షాళనలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిన విషయం తెలిసిందే.

## అమరవీరుల స్థూపానికి మరమ్మతులు చేయిస్తా...

కోనేరు శశాంక్

ప్రజాపక్షం/బాన్సువాడ:బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఇటీవల జిల్లా బిజెపి అధ్యక్షురాలు అరుణతార సమక్షంలో బిజెపి పార్టీలో చేరి తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా బాన్సువాడ పట్టణ శివారులోని కొయ్యగుట్ట చౌరస్తాలో భాజపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శశాంక్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అమర వీరుల స్థూపం పెచ్చులు ఊడి దీనస్తితిలో చూసి చలించి పోయి పదిహేనురోజుల్లో మరమ్మతులు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరవీరులు తమ ప్రాణాలు అర్పించారని, వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కొయ్యగుట్ట నుండి ర్యాలీగా వచ్చి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు శశాంక్‌ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కోణాల గంగా రెడ్డి, పార్టీ మండలాల అధ్యక్షులు దత్తాపురం సాయిబాబా, హరికృష్ణ, సున్నం సాయిలు, శంకర్, అశ్విన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలుగులోకి తేవడమే ఆల్ఫోర్స్ లక్ష్యం

మ్యాథ్స్ ఒలంపియా టెస్ట్‌కు విశేష స్పందన

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమని ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి అన్నారు.గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏమాట్ 2024 పేరిట మ్యాథ్స్ ఒలంపియా టెస్ట్ ను నిర్వహించగా విశేష స్పందన లభించింది. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి 517 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభకు పదును పెట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా రామానుజన్ జయంతి సందర్భంగా మాథ్స్ ఒలంపియాడ్ టెస్టు నిర్వహించి ఎంతో మంది విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామన్నారు.ప్రతిభగల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తున్నామనీ, ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పొందుతుందన్నారు. ప్రతిభావంతులను గుర్తించి వారికి పారితోషంతో పాటు సర్టిఫికెట్స్ అందజేస్తున్నామని అన్నారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేసిన విద్యార్థులకు,అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాప బృందం పాల్గొన్నారు.

## ఈద్గా గుమ్మటాలు ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిఎస్‌పికి వినతి....

ప్రజా పక్షం/మెట్ పల్లి : ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో ఈద్గా పరారీ గోడ పై ఉన్న నాలుగు గుమ్మటాలును శనివారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు, వారిని కఠినంగా శిక్షించాలని మెట్ పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఇబ్రహీంపట్నం ,మెట్ పల్లి , చెందిన మైనార్టీ నాయకులు డి.ఎస్.పి. రాములు కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ దీని కారకులైన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షిస్తామని,ఇలాంటివి పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామని ముస్లిం నాయకులకు డిఎస్పి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ,మెట్ పల్లి, మాత పెద్దలు, మైనారిటీ నాయకులు,యువకులు ఉన్నారు,

## నేటి నుంచి జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:సీఎం కప్ 2024 జిల్లా స్థాయి క్రీడాపోటీలను సోమవారం ఉదయం 9.30 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమవుతాయని డివైఎస్ఓ శ్రీనివాస్ తెలిపారు. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, బేస్‌బాల్ క్రీడాంశాలు నిర్వహించబడునని పేర్కొన్నారు. జూడో రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్‌లో నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని 16 మండలాల క్రీడాకారులు సుమారు 2 వేల మంది క్రీడోత్సవాలలో పాల్గొంటున్నారని తెలిపారు. అందుకు సంబంధించిన నిర్వహణ ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. వివిధ మండలాల నుంచి వచ్చే క్రీడాకారులు సకాలంలో హాజరై క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. క్రీడోత్సవాల క్రీడామైదానాల ఏర్పాట్లను కరీంనగర్ జిల్లా క్రీడా యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గడిసరెడ్డి జనార్దన్‌రెడ్డి, జిల్లా జూడో ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, కోకో స్టేట్ రిఫరీ బోర్డు చైర్మన్ సూర్య ప్రకాష్, టిజి పేట కార్యదర్శి అంతటి శంకరయ్య, పిడిలు పూదరి రమేష్, బొడ్డు సత్యనారాయణ, హనుమంతు జిల్లాలోని అన్ని క్రీడా సంఘాల బాద్యులు ,పిటి, పిడిలు సందర్శించారు.

## బాపూజీ వచనాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :బాపూజీ వచనాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, నాయకులు ఓమయ్య అన్నారు. ప్రెస్‌క్లబ్ బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో జిల్లా కేంద్రం నడి ఒడ్డున ఉందని, వచనాలయాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. మా పార్టీ తరపున వచనాలయ పరిరక్షణ సమితికి పూర్తి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఆలిండియా ర్యాంకు సాధించిన ప్రేమ్‌కుమార్‌కు సత్కారం



ప్రజాపక్షం/బాన్సువాడ:బాన్సువాడ మండలంలోని మొగలాన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుంకుడు మోరి తండాకు చెందిన సభావత్ ప్రేమ్‌కుమార్ ఇటీవల విడుదలైన ఆలిండియా ఎకనామిక్స్ సర్వీస్ అధికారిగా ఎంపికైనందుకు ఆదివారం ఉద్యోగులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. గ్రామీణ స్తాయి నుండి ఐఈఎస్ అధికారిగా ఎంపికవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సుంఖ్యానాయక్, శ్రీరామ్, రాజు, హరిలాల్, రాజు, సంగ్య పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికులకు దూరమవుతున్న సంక్షేమ ఫలాలు

అనర్హులకు లేబర్ కార్డులు మంజూరు


పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు

పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



ప్రజాపక్షం/రామగిరి : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల పెళ్ళి కానుక 30 వేలు,మెటర్నటీ 30వేలు, ప్రమాద బీమా 6 లక్షలు, శాశ్వత అంగవైకల్యం 4 లక్షలు వస్తాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్ల లేబర్ ఆఫీసర్లతో కుమ్మక్కై డిపార్ట్మెంట్ ఏజెంట్లమని చెప్పుకుంటూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ మీరు ఏ పని చేసిన సరే డబ్బులు ఇస్తే మీకు లేబర్ కార్డు ఇస్తామని వారి దగ్గర నుండి డబ్బులు వసూలుచేయడందినచర్యగా పెట్టుకున్నా రు అని అన్నారు. అర్హులకు అందవలసిన సంక్షేమ పథకా లు అనర్హులకు అందుతున్నాయి అన్నారు. జిల్లాలో లేబర్ కార్డు అంటే మూడు పువ్వులు ఆరు కాయలు అనే చం దంగా వ్యవహారం నడుస్తుందన్నారు.లేబర్ కార్డు ఇప్పిస్తామని మీ ఇంటికి మీ గల్లీలో కానీ ఎవరైనా వస్తే అలాంటి వారిని తరిమి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చా రు.ఏ జెంట్లమని చలామణి అవుతున్న వారిని అధికారులు పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కా ర్యక్రమంలో ఎస్కే షరీఫ్, సురేష్, శంకర్ ,రాము లు, మల్ల య్య, విష్ణువర్ధన్, సమ్మయ్య,సారయ్య, సంతోష్, రమేష్, పాల్గొన్నారు.

## మంథని జెఎన్‌టియులో మొదటి రోజు ముగిసిన గ్రూప్- 2 పరీక్ష



ప్రజాపక్షం/రామగిరి : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్ష కు 932 మంది అభ్యర్థుల గాను 492 మంది హాజరు కాగా 440 మంది గైర్హాజరైనారు. ముగ్గురు అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోకపోవడంతో పరీక్షకు అనుమతించలేదు. మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో 932 మంది గాను 489 మంది హాజరు కాగా 443 మంది పరీక్షకు హాజరు కాలేదని కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఏడుగురు అంగవైకల్య అభ్యర్థులకు సహాయకులతో పరీక్ష వ్రాయించడం జరిగింది. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మంథని సిఐ రాజు, రామగిరి ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ భారీ బందోబస్తు నిర్వహించారు.

# మతిస్థిమితం సరిగ్గా లేని వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామానికి చెందిన కుర్మ భూమవ్వ(70) అనే వృద్ధురాలు మృతిచెందినట్లు నిజాంసాగర్ పోలీసులు తెలిపారు. మానసిక స్థితి సరిగా లేక ఆమె ఈనెల 10న ఇంటి నుండి వెళ్ళగా కుటుంబీకులు తెలిసిన వారు, బంధువుల వద్ద వెతికినప్పటికి ఆచూకీ లభించలేదని, ఆదివారం ఉదయం బంజపల్లి గ్రామ శివారులోని పెద్ద బ్రిడ్జి రోడ్డు పక్కన ఆమె మృతదేహం కనిపించినట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించగా కాలకృత్యాలకు వెళ్ళి ప్రమాదవశాత్తు ఆమె చనిపోయి ఉంటుందని, మృతురాలి కుమారుడు సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంసాగర్ పోలీసులు తెలిపారు.

# అమరవీరుల స్థూపానికి మరమ్మతులు చేయిస్తా...

### బిజెపి నాయకులు కోనేరు శశాంక్

**ప్రజాపక్షం/బాన్సువాడ:**బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఇటీవల జిల్లా బిజెపి అధ్యక్షురాలు అరుణతార సమక్షంలో బిజెపి పార్టీలో చేరి తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా బాన్సువాడ పట్టణ శివారులోని కొయ్యగుట్ట చౌరస్తాలో భాజపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శశాంక్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అమర వీరుల స్థూపం పెచ్చులు ఊడి దీనస్తితిలో చూసి చలించిపోయి పదిహేనురోజుల్లో మరమ్మతులు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరవీరులు తమ ప్రాణాలు అర్పించారని, వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కొయ్యగుట్ట నుండి ర్యాలీగా వచ్చి అంబేడ్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు శశాంక్‌ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి, పార్టీ మండలాల అధ్యక్షులు దత్తాపురం సాయిబాబా, హరికృష్ణ, సున్నం సాయిలు, శంకర్, అశ్విన్, శివ శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాన ట్రస్ట్‌కు విరాళం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు చొప్పదండి పట్టణానికి చెందిన దూస లావణ్య రాము కుటుంబ సభ్యులు రూ.18117 లు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ సబ్యులకు ఆ అయ్యప్ప స్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్నం మునీందర్, గుర్రం హన్మంత రెడ్డి, దండె లింగన్న, కటుకం మహేష్ ఉన్నారు.

# ఆల్ఫోర్స్ మ్యాథ్స్ఒలంపియాడ్ టెస్ట్‌కు అనూహ్య స్పందన

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం కరీంనగర్‌లోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 కు అనూహ్య స్పందన లభించింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అంతకుముందు గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. రామానుజాన్ చిన్నతనం నుంచే గణిత శాస్త్రం పట్ల శ్రద్ద చూపెడుతూ అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని వారి సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి రామానుజన్‌న ఆదర్శంగా తీసుకుని గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి యేటా మాదిరిగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ, మహారాష్ట్రలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని వివిధ పాఠశాలకు చెందిన 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్ ఒలంపియాడ్ ఘనంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. కరీంనగర్ జిల్లా కేంద్రంగా నిర్వహించిన ఈ పరీక్షలో సుమారు 5197 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు సుమారు 15809 మంది విధ్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విధ్యార్థులకు , మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విధ్యార్థులకు 22న బహుమతులు ప్రధానం గొప్పగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల యాజమాన్యాలు, కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులున్నారు.

**బైంసా:**శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని చేసిన కృషి చాలా చారిత్రాత్మకమైనదని,మరవలేనిదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.బైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం నిర్వహించినటువంటి



అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 నిర్వహణలో భాగంగా బైంసా డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు 400 మంది వరకు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనం నుండే గణితశాస్త్రం పట్ల శ్రద్ధ చూపెడుతూ గణిత శాస్త్రంలో అనేక విషయాలను కనుగొని శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని వారి సేవలను కొనియాడారు.ప్రతి విద్యార్థి రామానుజన్ వలే కృషిచేసి వారి మార్గాన్ని అనుసరించి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు.ఈ నెల 22వ తేదిన అతిథుల చేతుల మీదుగా మొదటి మూడు స్థానాల్లో చేతుల మీదుగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర సదస్సు కరపత్ర ఆవిష్కరణ ఆదివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ నెల 21న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టఫ్ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మ గౌరవ రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది. కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన కళాకారులకు 25 వేల పెన్షన్ కల్పించాలని సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు పెంచాలని మరియు ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమ కళాకారులకు ఇవ్వాలని మరియు ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేయాలని ఐదు డిమాండ్లతో ఈ యొక్క రాష్ట్ర సదస్సును నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమములో జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్. ఉద్యమకళాకారులు జిల్లా అధ్యక్షులు గంగాధర్ నాయక్, ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్, కోశాధికారి కండ్లే అంజన్న, ఉపాధ్యక్షులు సంగేపు బాపు, సాంస్కృతిక కార్యదర్శి ఈదునూరి రమేష్, సైదల గంగజల, బొల్లి రాజు యాదవ్, సబ్బు జగన్, ఓరుగంటి రాకేష్, అరికెళ్ల చందు, అదినేని రజనీకాంత్, తదితర కళాకారులు పాల్గొన్నారు.


# ఉచిత వైద్య సేవలు

**ప్రజాపక్షం/కరీంనగర్:**మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని ఆరెపల్లి, సీతారాంపూర్ ప్రాంతాల పరిధిలోకి వచ్చే శ్రీ రాజరాజేశ్వర కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు చక్రవర్తుల రమణాచారి, ఎల్.రవి కాంత్, శేష శైలజల ఆద్వర్యంలో వైద్య బృందం రాజరాజేశ్వర కాలనీలో అనారోగ్యంతో ఉన్న 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేవారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మధుమేహ, థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు. బస్తీలోని ప్రముఖులు బొజ్జయ్య స్థానిక ప్రజల స్థితిగతులు, వారి ఆరోగ్యసమస్యల గురించి సమగ్రంగా తెలియజేశారు. అనంతరం డా.రమణాచారి బస్తీ వాసులకు ఆరోగ్య సూచనలు, పరిసరాల పరిశుభ్రతల గురించి వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షుడు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, విభాగ సహ వ్యవస్థ ప్రముఖదావులూరి మురళీధర్‌తో పాటు సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీదత్తసాయి జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం రైల్వే స్టేషన్ ఎదుట గుట్టపై వెలిసిన శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో ఆదివారం శ్రీదత్తసాయి జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. పూజారి రాంపెల్లి మురళీధరశర్మ వేద మంత్రోచ్ఛరణలతో శ్రీదత్తసాయికి 108 మంది పుణ్య దంపతులచే మహాక్షీరాభిషేకం, పుష్పాభిషేకం, దూప, దీప నైవేద్య విశేష పూజ కార్యక్రమాలు చేపట్టారు. పూజారులు మురళీధరశర్మ, రాంపెల్లి శ్రీనివాసశర్మలను మందిర కమిటీ ఛైర్మన్, స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ శాలువాలతో సన్మానించారు. మందిర కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కార్యదర్శి కలవేని మల్లేశం, మడక లింగమూర్తి, కోరబోయిన సాంబయ్య, డి.శ్రీలత, ఎ.శోభరాణి, పూజ, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మధు యాష్కి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి :**జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్న ,టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో 2వ వార్డులో జగన్ పద్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కీ గౌడ్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ని జామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్‌కు మధుయాష్కీ గౌడ్ ఈ జిల్లాకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. ప్రతిక్షణం ప్రజలు, రైతులు, అ న్ని రకాల వర్గాల ప్రజల కోసమే పని చేశారని,ఎమ్మెల్సీ జీవ న్న,మధు యాష్కి గౌడ్,ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. మధు యాష్కీ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదా లు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ టిపిసిసి ప్ర చార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం ,స్థానిక కౌన్సిలర్ లతజగ న్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నా రు.



# ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :**శ్రీరాంపూర్ ప్రాంతం ఆర్కే 8 కాలనీలో శ్రీ గణపతి శిరిడి సాయిబాబా దేవాలయంలో ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆదివారం బాబాకు 108 కలిశాలతో పాలాభిషేకం, లక్ష పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం స్థానిక ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, సంపత్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏల్పుల రవీందర్, చిలుక మల్లేష్, పొట్లచెర్ల రాములు, బండి తిరుపతి, కౌన్సిలర్ పూదరి కుమార్,స్వాములు సూరం మోహన్ రెడ్డి స్వామి, రాజేందర్ స్వామి, రాకేష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**జమ్మికుంట జెడ్‌పి ఉన్నత పాఠశాల పదవ తరగతి (1983 84 బ్యాచ్) బాల్య మిత్రుల వార్షిక సమ్మేళనాన్ని ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. పదవ తరగతి చదువకుని 40 సంవత్సరాలు పూర్తవుతున్న సంధర్భంగా కలుసుకున్న బాల్యమిత్రులు ఆటపాటలతో గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఐదు సంవత్సరాలలో బాల్యమిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ, ఇల్లందకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సంధర్భంగా భక్తులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని , సామాజిక కార్యక్రమాలను మున్ముందు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా ముకిరాల సంపత్‌రావు, కో కన్వీనర్‌గా మంద వెంకట రెడ్డి,కోశాధికారిగాగుండాసురేందర్,ఆర్గనైజర్‌గాబత్తిని సాంబయ్య, వాసుదేవరెడ్డి,గౌరవసలహాదారుడిగాగుడిమల్ల బలరాం, సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఎడపల్లిలో బైక్ చోరీ

### వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/ఎడపల్లి :**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉండటంతో ప్రజలు బెంబెలెతుతున్నారు. ప్రతిరోజు ఏదో ఒకచోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఆదివారం మధ్యాహ్నం ఎడపల్లి మండల కేంద్రం శివారులో గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్ ను ఎత్తుకెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. బర్దిపూర్ గ్రామానికి చెందిన సిద్దోళ్ల హన్మండ్లు అనే వ్యక్తికి చెందిన టిఎస్16ఎప్సీ 7378 నంబర్ గల టీవీఎస్ ర్యాడాన్ బైక్ ను పొలం పనుల నిమిత్తం ఎడపల్లి మండల కేంద్ర ం శివారులోని పెద్దవాగు వద్ద పార్క్ చేసి ఉంచాడు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు ఆ బైక్‌ను దొంగిలించుకొని వెళ్లారు. పనులు ముగించుకొని బైక్ వద్దకు వచ్చి చూ డగా బైక్ లేకపోవడంతో ఆందోళన చెందిన హన్మండ్లు స్థానికులకు సమాచారం అందించారు. అలాగే బాధితుడు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల హామీలను అమలు చేయాలి..

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా.(టి.యు.సి.ఐ)

రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అన్నింటిని రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆది వారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో శాస్త్రీయ నగర్ భగత్ సింగ్ భవన్లో జిల్లా అధ్యక్షుడు ఎం.బక్కన్న అధ్య క్షతన(టి.యు.సి.ఐ) జిల్లా కార్యవర్గ సమావేశం జరి గింది.ఈ సమావేశంలో టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 73 షెడ్యూల్ పరిశ్ర మల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అను గుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు,5 జీవోలను ప్రకటించి ఫైనల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడు దల చేయకపోవడం దారుణమైన విషయమని అన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్స్,క్లీనర్స్ వేతనాలను నెలకు 26 రూపాయలు పెంచాలని,2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని,డిమాండ్ చేశారు.బీడీ పరిశ్రమలు పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులందరికీ చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలు జీవన భృతి అమలు చేయాలని కోరారు.దేశవ్యాప్తంగా కనీస వేతనం 26 వేల రూపా యలు,పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలని నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీని రద్దు చేయాలని కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ పర్మినెంట్ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వం రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 27వ తేదీ న(టి.యు.సి.ఐ) జిల్లా మహాసభలను నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని సభలను జయప్రదం చేయవలసిందిగా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కార్యదర్శి ఎస్.గం గన్న జిల్లా కమిటీ నాయకులు,కే.లక్ష్మి.రేష్మ,గంగా మణి,ఎస్.లక్ష్మి,లత,భీమవ్వ.కిషన్,లక్ష్మణ్,వర్మ.రమే ష్ తదితరులు పాల్గొన్నారు



## నూతన కార్యవర్గం ఎన్నిక..

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండలంలోని భార తీయ జనతాపార్టీ మండల శాఖ అద్వ ర్యంలో బూత్స్థాయి కమిటి ఎన్నుకు న్నారు.ఆదివారం గునుకుల దేవేందర్రెడ్డి అద్యక్షతన సంస్థాగత ఎన్నికల మండల ఇంచార్జ్గా కంచర్ల పర్శరాములు,బీజేవైఎం నేషనల్ కో ఆర్డినేటర్ అనూష్యాదవ్ సమ క్షంలో నూతనంగా బూత్ కమిటీలు వేశారు.అబ్బనవేని తిరుపతి,పోతరాం నరేష్,లెంకల రాకేష్,బంజేరు గుగులోతు విజయ్,బాబాయి చెరువుతండాకు చెందిన రాజునాయక్,రంగంపేటకు దర్సింగ్ ,ఎర్ర గడ్డతండాకు విష్ణునాయక్,గర్జనపల్లికి కృష్ణ,శాంతి నగర్కు కుముటం రవిని ఎన్నుకున్నారు.కార్యక్రమంలో మాజి అద్య క్షులు బోడమల్లేషం,లకావత్ తిరుపతి,జిల్లా ఎస్టీ కార్యదర్శి రమేష్,ఎస్టీ మండలద్యక్షులు ప్రకాష్ లక్పత్,రాజునాయక్ న్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

* టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్.

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిఒ 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యా యులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజే యాలని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రభు త్వాన్ని కోరారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో టిఆర్టిఎఫ్ గంభీరావు పేట మండల శాఖ సమావేశం మండల అ ధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన సమావేవం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. కాంట్రిబ్యూ టరీ పెన్షన్ స్కీం( సిపిఎస్) ను రద్దు చేసి రాష్ట్రంలోని సుమారు రెండు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉపశ మనం కల్పించాలని కోరా రు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయు లందరికి స్థానికత ఆధారంగా చేసుకుని బదిలీ కోరుకున్న వారందరికి బదిలీ అవకా శం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సి హెచ్ బాలకిషన్, జిల్లా కౌన్సిలర్లు శనిగ రం రామచంద్రం, శనిగరం భాస్కర్, బాల రాజు, గంద్యాడపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విటిసి లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షో త్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికా రులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కోటి రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమ శిక్షణ పై అవగాహణ కల్పించడం జరుగుతుందని, అను క్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు.తదు పరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విటిసిలో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చి దిద్దాలని అన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్వోటు జియం బండి సత్యనారాయణ, మేనేజర్ సుర్జిత్, ఎస్ఈ ఎ.శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు వి.ఎస్.ఇందా, జ్ఞాన సంబంధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మీ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

* సమ్మెకు మద్దతు తెలిపిన నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ప్రభుత్వం పక్షాన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను కలిసి మీ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పని చేస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా, పిసిసి ప్రెసిడెంట్గా ఉన్న రేవంత్ రెడ్డి బాధలను గుర్తించి అండగా ఉంటామని చెప్పి మాట ఇవ్వడం జరిగిందని ఆ మాట ప్రకారమే ప్రభు త్వంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికి మీరంతా కుటుంబ సభ్యులుగా భావించి మీ యొక్క భోధన, వసతి కోసం సమాన పనికి సమాన హక్కుల కోసం పోరాడుతునన ఉద్యోగులకు, ఆ హక్కులు నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్న చదువులు చది వించాలనే లక్ష్యంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ఆర్ ఏర్పాటు చేసిన కస్తుర్బా గాంధీ స్కూళ్లను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వీరికి రావాల్సిన హక్కులు కల్పించలేని స్థితిలో తప్పుదోవ పట్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు ప్రవీణ్ జె. టోని, నాయకులు మొర రాజు, గోనె ఎల్లప్ప, అన్నల్దాస్ భాను, బైరినేని రాము, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం అవసరం

ఖనిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల న్యూడెమోక్రసీ సమావేశం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని వీటికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సీపీ ఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కె.గోవర్ధన్, ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్లు అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని స్నేహా సాహితీ గ్రంథాలయంలో సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ పార్టీ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయ కులు మాట్లాడుతూ, సింగ రేణిని ప్రైవేటీకరణ చేయా లని కేంద్ర ప్రభుత్వం ఆలో చిస్తున్నదని దానిని వ్యతిరే కించాలన్నారు. విప్లవ సం స్థల ఐక్యతతోనే నూత న ప్రజాస్వామిక విప్లవం సాధ్యమౌతుందన్నారు. న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్య దర్శి ఈదునూరి రామకృష్ణ, నాయకుడు మేకల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఐ.రాజేశం, ఈసంపల్లి రాజేందర్, గుండేటి మల్లేష్, పుట్టపాక స్వామి, చింతల శేఖర్, ప్రసాద్, బూసిపాక దేవయ్య, పద్మ, సంప త్లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** భక్తశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి వేడుకలు శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగ రంగ వైభవంగా నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజ నేయ ఆలయంలో దత్తాత్రేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని విగ్రహాలకు పాలభిషేకం చేశారు. అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి శ్రీనివాస్, గ్రామస్తులు అల్లం స్వామి, పెట్టం నారా యణ, జంబోజు రమణయ్య, రాఘవాచారి, రాజేందర్, ప్రసాద్ గంగాధర్, సత్తయ్య,తదితరులు ఉన్నారు.

## నేత్ర దానంతో ఇద్దరికీ చూపు

**ప్రజాపక్షం/రామగిరి :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేశవ నగర్కు చెందిన ఓరగంటి రాజమ్మ అనే వృద్ధురాలు శని వారం మృతి చెందింది. ఛత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షులు, మనవడు జంగపిల్లి సతీష్ ప్రత్యేక చొరువతా వారి అమ్మమ్మ రాజమ్మ నేత్రాలను లయన్స్ క్లబ్, సదాశయ పౌండే షన్ ఆధ్వర్యంలో నేత్రాలను దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ పౌండేషన్ మండల అధ్య క్షులు బొజ్జ నర్సింహాచారి, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థా పక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు జంగవెల్లి అజయ్, జంగవెల్లి చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలో గ్రూప్2 పరీ క్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆది వారం పెద్దపల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షలో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4410 మంది హాజరు కాగా, 4608 మంది అభ్యర్థులు గైర్హాజర య్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4450 మంది అభ్యర్థులు హజరు కాగా, 4568 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అద నపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బోధనేతర సిబ్బందికి రూ.26 వేలు వేతనం ఇవ్వాలి




అంతర్గాం కెజిబివి ఎదుట వర్కర్ల ధర్నా

**ప్రజాపక్షం/అంతర్గాం :** కస్తూర్భాగాంధీ బాలికల విద్యాల యాల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని ఇఫ్టూ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసీయేషన్ డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలోని కెజిబివిపాఠశాల ద్వారం ఎదుట ఆదివారం వర్కర్లు ధర్నా చేప ట్టారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ మాట్లాడుతూ కెజిబివిల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వాలన్నారు. ఏళ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని అనేకమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన, అధికారులకు వినతిపత్రాలు అందజే సిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహిరస్తున్నారని, ఇప్పటి కైన ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు వెంటనే పరిష్కరించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు కొల్లూరి మల్లేష్, బొంతు ఆనంద్, సిహెచ్.సునీత, జి.సుమలత, పి.రాజమణి, ఆర్.దీప, బి.శైలజ, బి.మాధవిలు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఖాళీల భర్తీకి పివైఎల్ డిమాండ్

చలో అసెంబ్లీకి పిలుపు

**ప్రజాపక్షం/రామగుండం :** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చేపడుతున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ప్రగతి శీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర నాయకులు ఆరుముళ్ల తిరుపతి, జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్లు నిరుద్యోగ యువతను కోరారు. ఆదివారం రామగుండం పట్ట ణంలో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరంగా ఉంద న్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్తో బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ నిరుద్యోగులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పివైఎల్ మండల, జిల్లా నాయకులు సమ్మెట తిరుపతి, బొంతు ఆనంద్, ఈదు నూరి బాబు, తిరుపతి, స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.